మద్యం మత్తులో వృద్ధుడు సజీవదహనం

పెంట చిన్ననాగు(ఫైల్)

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మద్యం మత్తులో పెంట చిన్ననాగు(74) అనే వృద్ధుడు సిగరెట్ కారణంగా మంచంతో పాటు కాలిపోయిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని ధర్మవరం గ్రామంలోని పెంటవీధిలో చోటుచేసుకుంది. సీఐ వి నారాయణమూర్తి వివరాలు ప్రకారం... పెంట చిన్ననాగు గ్రామంలో తన భార్యతో కలిసి జీవిస్తున్నాడు. శనివారం రాత్రి మద్యం సేవించి వచ్చి బీడీ తాగుతూ భోజనం చేయకుండా సపరేట్‌గా రూములో వెళ్లి తలుపులు వేసుకొని పడుకున్నాడు. అది ప్లాస్టిక్ పట్టి మంచంకావడంతో బీడీ అంటుకొని తల నుండి కాలివరకూ పాక్షికంగా కాలిన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. మృతునికి ఇద్దరు కుమారులున్నారు. మృతుని భార్య సూర్యుడమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాదరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

వందేభారత్ రైలుకి బొబ్బిలి జంక్షన్ లో హాల్టుకై కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈ నెల 16వ తేదీ(సోమవారం) నుంచి దుర్గ్-విశాఖ వందేభారత్ రైలు ప్రారంభించిన నేపథ్యంలో బొబ్బిలి రైల్వేస్టేషన్ జంక్షన్లో హాల్ట్ లేనందున, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కింజరాపు రామ్మోహన్ నాయుడుని ఆదివారం కలిసి బొబ్బిలి జంక్షన్‌లో హాల్టును కల్పించేవిధంగా చూడాలని ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీనాయన) కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి ఈ విషయమై సంబంధిత మంత్రి, అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

24న వాసవి క్లబ్ క్యాబినెట్

వాసవి క్లబ్ జోన్ చైర్మన్ నానాజీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట పట్టణ కేంద్రంలో ఉన్న వాసవి క్లబ్ మెగా ఎస్ కోట ఆధ్వర్యం లో ఈనెల 24న సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించుచున్నట్లు ఆ సంస్థజోన్ చైర్మన్ నానాజీ తెలియజేశారు . నానాజీ మాట్లాడుతూ వాసవి క్లబ్ ప్రతినిధులు అందరూ ఈ క్యాబినెట్ మీటింగ్‌లో పాల్గొనాలని కోరారు. ఈ 28వ తారీకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఒక కోటి మొక్కలు నాటాలి అనే ఆలోచనతో సీడ్ బాల్ ప్రక్రియ ద్వారా మొక్కలు వేగవంతంగా పెరుగుతాయని తెలియజేసి మండలం పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థుల తో ఈ సీడ్ బాల్ కార్యక్రమం చేపట్టతున్నట్లు తెలియజేశారు.

మంత్రి అచ్చెన్నను కలిసిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర- శృంగవరపుకోట/వేపాడ : సోమవారం ఉదయం విశాఖ పట్నంలో గల తన నివాసంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ పశు సంవర్ధక పాడి పరిశ్రమల అభివృద్ధి మత్సశాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్. అనంతరం నియోజకవర్గంలో రైతుల సమస్యలు, రైతు బజార్, పశువుల సైడ్ల నిర్మాణాల గురించి మరియు కొత్తవలస పట్టణ కేంద్రంలో గల మార్కెట్ యార్డ్ నూతన భవన నిర్మాణం కొరకు ఇతర వ్యవసాయ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అచ్చెంనాయుడు గారు నియోజకవర్గ సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో చీపురుపల్లి జట్టు విజయకేతనం..

విశాలాంధ్ర-చీపురుపల్లి : యుటిఎఫ్ ఉత్సవాల భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నందు చీపురుపల్లి మండల జట్టు ప్రథమ స్థానం సాధించి విజయకేతన్ ఎగరవేసింది. సోమవారం జిల్లా స్థాయిలో రాజీవ్ స్టేడియంలో జరిగిన క్రికెట్ ఫైనల్ పోటీల్లో చీపురుపల్లి టీచర్స్ టీమ్ ఫైనల్ లో విజయం సాధించడంపట్ల యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల అప్పలనాయుడు మెంబెర్స్ అందరికీ అభినందనలు తెలియజేశారు. రాజీవ్ స్టేడియం నందు సోమవారం జరిగిన ఫైనల్ పోటీలలో చీపురుపల్లి గజపతినగరం టీములు పోటీపడగా గజపతి నగరం టీంపై చీపురుపల్లి టీం విజయకేతనం ఎగురవేసింది. చీపురుపల్లి క్రికెట్ టీమ్ మెంబెర్స్‌లు. కెప్టెన్ బోయ్స్ హైస్కూల్ పీడీ పీసీ స్వరూప్, వైస్ కెప్టెన్ మెట్టపల్లి పీడీ బాసిన సతీష్, వికెట్ కీపర్ ఎ.వి.ఆర్.డి.ప్రసాద్, ఆల్ రౌండర్ మండల రమేష్, అల్తి చంద్రశేఖర్, ఇ.గణేష్, జి.ఎస్.దొర, టి.ముత్తు, జి.మౌళి, వై.వి.రమణ, ఎమ్.నాగేశ్వరరావు, మాతా తిరుపతిరావు, బి.సూర్యనారాయణ, ఆర్ మోహన్ బాబు, ఎమ్ రమణ తదితరులు ఉన్నారు.

ఉద్యోగులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర -లక్కవరపుకోట: ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల టీడీపీ కార్యాలయంలో ఎస్.కోట నియోజకవర్గం గిరిజన ఉద్యోగులు అందరూ కలిసి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, దంపతులు కేబీఏ రాంప్రసాద్ ను పుష్పగుచమిర్చి శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగస్తులు అదరూ కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని ఉద్యోగులకు ఏ రకమైన అవసరం వచ్చిన వారికి అండగా ఉండి వారి అవసరం తీర్చడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయునికి పూర్వ విద్యార్థుల సత్కారం

విశాలాంధ్ర-రాజాం: ఇటీవల పదవీవిరమణ గావించిన వాండ్రంగి గౌరీ కుమార్ ను పూర్వ విద్యార్థులు ఆత్మీయ సత్కారం గావించారు. బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసి గతనెలలో పదవీవిరమణ గావించిన గౌరీ కుమార్ ను, రెండు దశాబ్దాల క్రితంనాటి తన శిష్య బృందం తమ కృతజ్ఞతా పూర్వకంగా ఆత్మీయతతో సన్మానించారు. నేడు ఉద్యోగ, ఉపాధి రీత్యా వేర్వేరు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ఆ పూర్వవిద్యార్థులు తమకు విద్యాబుద్ధులనంది చిన గురువుని గుర్తుంచుకొని పదవీ విరమణ పొందారని తెలుసుకొని సన్మానాన్ని చేసి తమ గురుభక్తిని2004బి2005 విద్యార్థులు చాటుకున్నారు. ఇదే వేదికపై ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన పి.కృష్ణారావు ను సన్మానం చేశారు ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణారావు, వి.రాజ్యలక్ష్మి,.ఆంగ్లపాధ్యాయులు బి.వి. అచ్యుతకుమార్, హిందీ ఉపాధ్యాయులు పి. కృష్ణారావు, పూర్వ విద్యార్థులు జి.కనకరాజు, జి.సంతోష్, ప్రమీల, మహాలక్ష్మి,పి.రేఖ, బి.ఆదినారాయణ, బోడి రామకృష్ణ పాల్గొన్నారు.

భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం రెడ్డిక వీధి కీ చెందిన జామి ఆదిలక్ష్మి తన భర్త జామి అప్పారావు(40) తాగుడుకు అలవాటు పడి తన ఇంట్లో సామాన్లు అమ్మి మద్యం తాగుతున్నందున ఫిర్యాది తన భర్తను మందలించి తన కన్నవారిల్లు అయిన కోరాడ వీధికి గత రాత్రి వెళ్ళిపోయింది. ఈనెల 16న ఉదయాన్నే తన ఇంటి తలుపులు తెరిచి ఉండడం చూసి ఇంటి ఓనర్ ఫిర్యాదుకి సమాచారం ఇవ్వగా వెంటనే భార్య తన ఇంటికి వచ్చి చూడగా తన భర్త సీలింగ్ రాడ్కు ఉరివేసుకొనిఉన్నాడు, ఫిర్యాదు ఇచ్చిన రిపోర్ట్ మేరకు సిఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ టి శ్రీహరి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకుల సీతంపేటలో అగ్నిప్రమాదం..

రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని ఆకుల సీతంపేట గ్రామంలో సోమవారం తెల్లవారు జాము 2.గంట సమయంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. గ్రామస్తులు ఇచ్చిన వివరాలివి.. ఆకుల సీతంపేటలో ఆదివారం రాత్రి వినాయక నిమజ్జనంలో భాగంగా బాణాసంచా పేలుడు జరపడంతో తారాజువ్వలు షెడ్లపై పడి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. గ్రామానికి చెందిన ముడారపు ఈశ్వర రావు గ్రామానికి అనుకొని ఆర్ అండ్ బి రహదారి పక్కన నాటు కోళ్ల పెంపకం కమ్మల షెడ్లపై ప్రమాదవశాత్తు పడడంతో ఈ అగ్ని ప్రమాదం జరిగిందని చెపుతున్నారు. ఇందులో భాగంగా 12 విలువైన నాటు కోళ్లు, విలువైన టేకు కలప, సీలింగ్ ఫ్యాన్లు, వంట పాత్రలు, 25కేజీల బియ్యం, ఒక ఇనుప మంచం కాలి బూడిదయ్యాయి. ఈ విషయం శృంగవరపుకోట అగ్రిమాపక కేంద్రానికి ఫోన్లో సమాచారం అందించగా అగ్నిమాపక కేంద్రం వచ్చి అదుపు చేసేసరికే పూర్తిగా నష్టం వాటిల్లిందని తెలిపారు. అలాగే రెవెన్యూ సిబ్బంది వీఆర్వో జి.శ్రీను సంఘటనా స్థలానికి చేరుకుని ఆస్తినష్టంపై అంచనా వేసి జిల్లా అధికారులకు, నివేదిస్తామన్నారు. బాధితుడు ముడారపు ఈశ్వరరావు ఆదివారం సాయంత్రం పని నిమిత్తం విశాఖ వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగే సమయంలో లేకపోవడం వల్ల ఇంత ఘోరం జరిగిందని కన్నీటి పర్యంతమయ్యాడు.

సెంచూరియన్ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆస్ట్రేలియా లోని మోనాష్ విశ్వవిద్యాలయ రూరల్ హెల్త్ హెడ్ ప్రొఫెసర్ మార్ట్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలోని ల్యాబ్స్ పరిశీలించారు. ఆప్టొమెట్రీ, రేడియాలజీ, అనాటమీ, ఇ-ఆటోల తయారీ, జైరో ప్లేన్, ఎ.ఆర్.వి.ఆర్. ల్యాబ్, కంప్యూటర్ న్యూమరికల్ యూనిట్, కుట్టు యంత్రాల యూనిట్, టిష్యూ కల్చర్ ప్లాంట్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విత్తనం వంటి వారని వారి ఆకాంక్షలు నెరవేరాలంటే చెట్టు మాదిరిగా ఎదగాలన్నారు. అనంతరం వివిధ అంశాలపై ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావుతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం భువనేశ్వర్ క్యాంపస్ నుంచి స్కూల్ ఆఫ్ పారామెడిక్స్ అండ్ అల్లీడ్ హెల్త్ సైన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్ ఝా, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఐక్యూఏసి హెడ్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, ఇన్చార్జి డీన్ డాక్టర్ విజయ్ బాబు, ఆప్టొమెట్రీ హెడ్ సౌరజిత్ కుమార్ బెనర్జీ, శ్రావణి పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఈద్ మిలాద్ ఉన్ నబీ

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లాలో 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా జిల్లా కేంద్రంలోను, ఇతర ప్రాంతాల్లోను ముస్లిం సోదరులు చేపట్టిన ర్యాలీలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సెప్టెంబరు 16న తెలిపారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మహ్మద్ ప్రవక్తను స్మరించుకొంటూ ముస్లిం సోదరులు 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకొని, పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించి, మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం - హిందూ సోదరులు నిలిచారన్నారు. 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మసీదులు వద్ద ముందుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎస్.కోట, రాజాం, కొత్తవలస, బొబ్బిలి, విజయనగరం మరియు ఇతర ప్రాంతాల్లో 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీలు నిర్వహిస్తారని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అందించిన ముందస్తు సమాచారంతో ర్యాలీల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ చర్యలు చేపట్టిందన్నారు. విజయనగరం పట్టణం అబాదవీధి నుండి ప్రారంభమైన ర్యాలీ కోట జంక్షన్, సింహాచలం మేడ, బాలాజీ జంక్షన్, ఆర్టీసి కాంప్లెక్స్, రైల్వే స్టేషను రోడ్డు, కన్యకా పరమేశ్వరి టెంపుల్, గంట స్థంభం, పైడితల్లమ్మ టెంపుల్, మూడు లాంతర్లు మీదుగా తిరిగి అబాదవీధికి చేరిందన్నారు. ఈ ర్యాలీలో సుమారు 1500 మంది ముస్లిం సోదరులు పాల్గొనగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భారీ ర్యాలీని శాంతియుతంగా ముగిసేలాగ, వాహనాల రాకపోకలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖ బందో బస్తు, భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ బందోబస్తులో విజయనగరం 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ఎస్ఐలు ప్రసన్న కుమార్, నరేష్, హరిబాబు నాయుడు, సుదర్శనరావు, సూర్య కుమారి, దుర్గాప్రసాద్, వీర జనార్ధన్, చిన్నారావు, లోవరాజు, శంబంగి రవి, ఎ.మహేశ్వర రాజు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

కోర్టు నిర్మాణాన్ని వేగవంతం చేస్తాం...

కిమిడి కళా వెంకట్రావు

న్యాయపరమైన అడ్డంకులపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తా

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఎంతోకాలంగా అపరిస్కృతంగా ఉన్న చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణ సముదాయాన్ని చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు సోమవారం సాయంత్రం పరిశీలించారు.. కోర్టు నిర్మాణానికి మంజూరైన నిధుల విషయంపై ఆర్అండ్‌బి జేఈ ని ప్రశ్నించారు.. చీపురుపల్లి జూనియర్ కోర్ట్ నిర్మాణమునకు ఇటీవల నాలుగు కోట్ల అరవై లక్షలతో అంచనాలు సిద్ధంచేసి పంపించినట్లు ఆర్ అండ్ బి అధికారులు కిమిడికి తెలిపారు. అలాగే ప్రస్తుతం చీపురుపల్లి కోర్టు ఉన్న స్థలంతో పాటు ఈ స్థలానికి దక్షిణ దిశగా ఉన్న రెవెన్యూ స్థలం 10 సెంట్లు నూతన కోర్టు భవన నిర్మాణానికి అవసరమని గతంలో జిల్లా కలెక్టర్ దీనికి అనుమతి ఇచ్చారని న్యాయవాదులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై జిల్లా అధికారులతో ప్రభుత్వంతో చర్చించి కోతికి అవసరమైన 10 సెంట్లు స్థలాన్ని కోర్టు నిర్మాణమునకు కేటాయించే దిశగా కృషి చేస్తామని అన్నారు. అలాగే జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భావం నిర్మాణమునకు అవసరమైన మిగిలి ఉన్న అన్ని అనుమతులను ప్రభుత్వం ద్వారా చేయించి త్వరితగతిన నిర్మాణం జరిగేలా చర్యలు చేపడతామని ఆయన న్యాయవాదులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రౌతు కామనాయుడు మాజీ ఆర్ఈసిఎస్ చైర్మన్ ధర్మాన రామచంద్రుడు గవిడి నాగరాజు ఆరతి సాహూ సబ్బి సోనియా న్యాయవాదులు ఆర్ నాగభూషణరావు రౌతు రమేష్ నాయుడు ప్రసాద్ రఘుపతి నాయుడు, మండల సూర్యనారాయణ టీవీ వి శ్రీదేవి అప్పల తవిటి నాయుడు, ఆర్ సత్యనారాయణ. గోపి ఇతర టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరోగ్య శాఖామంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను చీపురుపల్లి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాస రావు, ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తర ఆంధ్ర సత్యన్న సేన విజయనగరం ఆధ్వర్యంలో చీపురుపల్లిలో ఘనంగా ఆరోగ్య శాఖ మాత్యులు సత్యకుమార్ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోపల వైద్యం చేయించుకుంటున్న రోగులతో పాటు, బయట ఉన్న పేదలకు కూడా భోజనాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మెరకముడిదాం మండలం అధ్యక్షులు సరిది రామునాయుడు గరివిడి మండలం అధ్యక్షులు గుంటబోయిన త్రినాధ్‌రామ్, గజపతి నగరం అసెంబ్లీ కన్వీనర్ శ్రీ సరిది దుర్గాప్రసాద్, మనవ్విత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బీవీ గోవిందరాజులు, ఆసుపత్రి డాక్టర్ లు సిబ్బంది పాలుగోన్నారు.

స్వచ్ఛతా హి విజయవంతం చేయండి

నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేందుకై స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ప్రతిరోజు నిర్వహించనున్న కార్యక్రమాలపై వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ఈరోజు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన సమీక్షలో విభాగాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ మరియు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. రేపు మంగళవారం ఉదయం ఏడు గంటలకు అయ్యకోనేరు వద్ద భారీ మానవహారం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు,విద్య సంస్థలు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు,ప్రజలు పాల్గొని మానవహారంగా ఏర్పాటై స్వచ్ఛత హీ సేవ కార్యక్రమ ఔన్నత్యాన్ని తెలియపరచనున్నారని చెప్పారు. అనంతరం అయ్యకోనేరు శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతిరోజు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలు భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమల రావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఈఈ కే శ్రీనివాసరావు, రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు, ఏసీపీ అమ్మాజీ రావు, ఏవో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఆమోదం లేకుండా ఎస్సీ వర్గీకరణ చెల్లదు

విశాలాంధ్ర-శృంగవరపు కోట: పార్లమెంట్ ఆమోదం లేకుండా ఎస్సీ వర్గీకరణ చెల్లదని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని జిల్లా దళిత నాయకులు. ఆతవ. ఉదయ భాస్కర్, డోల. కేశవ అన్నారు సోమవారం ధర్మవరం గ్రామంలో సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా జరిగిన సభలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాజ్యాంగం లో ఆర్టికల్ 341 కు విరుద్దంగా, పార్లమెంట్ ఆమోదం లేకుండా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చెల్లదని వ్యతిరేకించారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బండ. అప్పన్న, రాజు, లోతేటి. చెల్లయ్య, అప్పారావు, కొట్టాం నాయకులు గుర్రపు శ్రీను, కోటరావు తదితరులు పాల్గొన్నారు.

దళిత ఉద్యమ నేత బొజ్జా తారకం 8వ వర్ధంతి

విశాలాంధ్ర-రాజాం: రాజాం బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో బొజ్జతారకం 8వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మానవ హక్కుల నేత ,సుదీర్ఘకాలం పీడిత జనాల, దళితుల పక్షాన చుండూరు, కారంచేడు, లక్ష్మీపేట దళితుల ఊచకోత పై న్యాయ పోరాటం చేసిన అలుపెరగని పోరాటం చేసిన మహాయోధులని కీర్తిశేషులు బొజ్జా తారకం 8 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి. అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జరజాన నీలయ్య రాజాం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి బొత్స బుద్ధుడు, తవిటయ్య పాపారావు, అన్నారావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

రాజాంలో ముస్లింల శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-రాజాం : మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ -ఉన్ - నబి పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి కాలనీ నుండి పట్టణ ప్రధాన రహదారుల్లో శాంతి ర్యాలీ నిర్వహించారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సర్వమానవాళికి, ప్రపంచ శాంతికి దివ్య పురుషుడైన మహమ్మద్ ప్రవక్త జన్మదిన మైన మిలాధుల్నబి పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని రజియె ముస్తఫా కమిటీ అధ్యక్షుడు ఇమ్రాన్ అన్నారు. నజీర్, ఫారుక్ ,ఇబ్రహీం, జాసీం తదితరులు పాల్గొన్నారు.

18 నుండి జిల్లా స్థాయి జూడో ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-బొబ్బిలి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జూడో బాల, బాలికల ఎంపిక పోటీలు ఈనెల 18 న మంగళవారం నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురం మండలం కొట్టక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో ఉదయం 9 గంటల నుంచి నందు నిర్వహించబడతాయని జిల్లా అండర్ 14,అండర్ 17 స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణంరాజు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఉమ్మడి విజయనగరం జిల్లాలోని బాల బాలికలు అందరూ అర్హులు. అండర్ 14 విభాగం లో పోటీపడేవారు 1.1.2011 తరువాత పుట్టిన వారు, అండర్ 17 విభాగంలో పోటీ పడే వారు 1.1.2008 తరువాత పుట్టే వారు అర్హులు అని తెలియజేశారు.ఇతర వివరాలకు కొట్టెక్కి ఉన్నత పాఠశాల జిల్లా జూడో అసోసియేషన్ కార్యదర్శి బొత్స రత్న కిశోర్ (ఫోన్: 9440127587) ను సంప్రదిం చాలని తెలియజేశారు. కాగా ఇదే వేదికపై ఇదే రోజు అండర్ 19 జూడో జిల్లా స్థాయి ఎంపికలు కూడా నిర్వహించబడతాయని అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణ తెలియ జేశారు.

రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు

ఆండ్ర ఎస్ఐ సీతారాం

విశాలాంధ్ర -మెంటాడ: మెంటాడ మండల కేంద్రం నుంచి ఆండ్ర పోలీస్ స్టేషన్ వరకు సుమారుగా 8 కిలోమీటర్లు ఇరువైపులా సోమవారం ఆండ్ర ఎస్సై సీతారాం ఆదేశాల మేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తుప్పలు డొంకలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రహదారిపై వాహనాలతో ప్రయాణిస్తున్నప్పుడు ఎదురుగా వస్తున్న వాహనాలు పిచ్చి మొక్కలు తో నిండి ఉన్న రోడ్డు ఇరువైపులా ఎక్కువగా పేరుకుపోవడం వలన ఎదురుగా వస్తున్న వాహనం కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టమని ఆండ్ర ఎస్సైసీతారాం తెలిపారు. రాగానే ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని కొంతమంది వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం వలన పోలీస్ లు పట్ల ప్రజల్లో కూడా మంచి ఆలోచన విధానం కనపరుస్తుందని కొంతమంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెంటాడ మండలం యువకులు గ్రామస్తులు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించారు.

రవాణా సౌకర్యంతోనే అభివృద్ధి సాధ్యం

విశాఖపట్నం నుండి రాయిపూర్ వరకు వెళ్లే

వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం: రవాణా సౌకర్యాలు ఉండే ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు తెలిపారు. సోమవారం విజయనగరం రైల్వే స్టేషన్ లో వందే భారత్ ఎక్స్ప్రెస్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ , చత్తీస్ఘడ్ రాష్ట్రాలు ఈ ఎక్స్ప్రెస్ వలన లబ్ది పొందుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెడ్కర్ మాట్లాడుతూ విజయనగరం జిల్లా ప్రయాణికులకు సౌకర్యవంతమైన రైలును ప్రారంభించినందుకు ప్రధాని మోడీ గారికి , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గార్లకు జిల్లా వాసుల తరపున తెలిపారు. జిల్లాకు చెందిన బొబ్బిలి లో కూడా వందే భారత్ కు హాల్టింగ్ ఉండేలా చూడాలని ఎం.పి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి బొబ్బిలి లో తప్పకుండా ఆగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎచ్చెర్ల శాసన సభ్యులు ఎన్. ఈశ్వర రావు మాట్లాడుతూ ఏడాది కాలంలో విశాఖ నుండి 2 వందే భారత్ ఎక్స్ప్రెస్ లను పి.ఎం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. వికసిత్ భారత్ పేరుతో 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని ప్రధాని కృషి చేస్తున్నారని తెలిపారు. వందే భారత్ ఎక్స్ప్రెస్ ను ప్రధాని మోడీ వర్చువల్ గా నేడు 6 వన్దే భారత్ రైళ్లను ప్రారంభించారని అందులో విశాఖ నుండి దుర్గ్ వరకు ఒకటని తెలిపారు. ఇంతవరకు దేశం లో 61 వందే భారత్ ఎక్స్ప్రెస్ లను ప్రారంభించినట్లు తెలిపారు. వందే భారత్ ఎక్స్ప్రెస్ లో విశాఖపట్నం నుండి పౌర విమానయాన మంత్రి కె. రాం మోహన్ నాయుడు విజయనగరం చేరుకున్నారు. విజయనగరం నుండి ఎం.పి కలిశెట్టి కుటుంబ సభ్యలతో కలసి రాయగడ వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో పాల్గొని విజేతలైన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో. డి.ఎం.ఈ ఎన్ వి రమణ, రైల్వే అధికారులు పాల్గొన్నారు. ..

హెచ్ఐవి-ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-బొబ్బిలి: హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్ర మాన్ని యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజషన్ సిబ్బంది ఉమా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సిబ్బంది ఆర్డబ్ల్యూ కె.ఉమా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ..ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, కండోము వాడడం వలనఎయిడ్స్ రాకుండా సుఖ వ్యాధులు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని విద్యార్థులకు అవగాహహన కల్పించారు హెచ్.ఐ.వి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం పై సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, విద్యార్థులకు వివరించారు.అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావుహాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెట్ట కాలనీలో మహా అన్నదానం

విశాలాంధ్ర-చీపురుపల్లి : శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవములు సందర్భంగా చీపురుపల్లి టౌన్ గులివిందాడ అగ్రహారం మెట్ట కోలని లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు ప్రారంభించారు.. అన్నదాన కార్యక్రమంలో జి అగ్రహారం ఆకులపేట కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు మాజీ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రౌతు నారాయణరావు, అంబళ్ళ ఆది బూరాడ సత్యనారాయణ బూరాడ చిన్న బూరాడ కృష్ణ మరియు కనిమెరకల ఈశ్వర రావు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డెంకాడలో భారీ అన్నదానం

విశాలాంధ్ర -డెంకాడ: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ ఆఫీసుకు ఎదురుగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం రిటైర్డ్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రొంగలి కనక సింహాచలం, గ్రామ పెద్దలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

40 వేలకు తాపేశ్వరం లడ్డు వేలం

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలోని లావేరు రోడ్డులో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు సారధ్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం వద్ద సోమవారం నాడు జరిపిన లడ్డు వేలంపాటలో తాపేశ్వరం లడ్డుని 40000 116 రూపాయలకు పట్టణానికి చెందిన సురుబంగారయ్య గారి ఉమా శంకర్ కైవసం చేసుకున్నారు. వినాయకునికి నైవేద్యముగా పట్టణానికి చెందిన పవన్ సాయి సురేష్ విరాళంగా అందజేసిన లడ్డుని వేలం పట ద్వారా పంపిణీ చేశారు. గవిడి నాగరాజు యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లడ్డూను దక్కించుకున్న ఉమాశకరును ప్రసాదం లడ్డూని మేళతాళాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో యువసేన యువకులతో పాటు కొత్తగా విడివీధి విజయ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

కొత్తవలసలో కోలాటాల మధ్య అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం

విశాలాంధ్ర -వంగర: మండలంలో కొత్తవలస గ్రామంలో కోలాటాలమధ్య వినాయక నిమజ్జనోత్సవం జరిపారు. ఆదివారం రాత్రి గ్రామ పెద్దలు గోవింద్, మహేష్ అధ్వర్యంలో గణనాయకుని నిమజ్జనకార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోమహిళలు,అతి చిన్న వయసులో నున్నపిల్లలతో సహా గ్రామస్తుల డ్యాన్సులుతో గ్రామమంతా ఆ విఘ్నేశ్వరునిబొమ్మని వీధి,వీధుల సాయంకాలం 6.30 గంటలకు మొదలు పెట్టారు.గ్రామమంతా అన్ని వీధుల్లో అర్ధరాత్రి వరకుతిప్పి గ్రామ సమీపాననున్న డ్యాంలోఅర్ధరాత్రి 2.3 గంటలకు ఆ . బుద్ధితో ఆ మహోత్కార్యమును పూర్తి చేసి త్యాగమునకు ఆదర్శమునందించాడని పేర్కొన్నారు. అనేక సుగుణములతో పాటు అపారమైన సూక్ష్మబుద్ధి గలవాడు కనుకనే వినాయకుడు ప్రథమ పూజ్యుడైనాడని వర్ణించారు. తనను ఆశ్రయించిన వారికి విఘ్నములు బాధించకుండా చూసుకుంటాడు కనుక విఘ్నేశ్వరుడు అయినాడన్నారు. ప్రతీమనిషియందునూ వినాయకతత్త్వం నిండి ఉందనిపేర్కొన్నారు. మీలోని మనోబుద్ధి, అహంకారాది వికారములకు మీరే నాయకులు కాగలగాలనితేలిపారు. సమస్త ఇంద్రియములూ మంచివైపునకు మరలునట్లు మీరు నాయకత్వం వహించాలినిపేర్కొన్నారు. శారీరక శ్రమను లెక్క చేయక మీ సమస్త శక్తి సామర్థ్యాలను లోకహితం కొరకు త్యాగం చేయాలనీ, ఇలలో దైవమైన మీ తల్లిదండ్రులకు విధేయులై మసలుకోవాలనివివరించారు. జగత్పితయైన పరమేశ్వరుణ్ణి మనస్సునందు ప్రతిష్ఠించుకోవాలనీ, దీని నిమిత్తం వచ్చినదే వినాయక చవితి గాపేర్కొన్నారు.ఈ విదం గా మనం చేసినపుడే ఆ ప్రధమ పూజ్య వినాయకుణ్ణి సంతృప్తిపరచిన వారవుతామని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో అందరూ చిన్నా, పెద్దా,స్త్రీలు పురుషులు చిన్నపిల్లలుతదితరులు పెద్దఎత్తునపాల్గొన్నారు.

నగర పంచాయతీ అధికారుల చేతివాటం..!

రూ.కోటి విలువ చేసే వివాదస్పద స్థలానికి పన్ను వేసిన అధికారులు

విఎల్ టి రద్దు చేయాలన్న ఎమ్మెల్యే ఆదేశాలు భేఖాతర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీలో అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాట.. అన్న చందంగా సాగుతోంది. కాసులిస్తే ఏ పనైనా అవుతుందని నిరూపించారు. అధికారులు చేతివాటం చూపించి వివాదస్పద స్థలానికి వేకెన్సీ ల్యాండ్ టాక్స్ విధించారు. ఈ పనికి లక్షలు చేతులు మారాయని స్థానికులు విమర్శిస్తున్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీలోని విజయనగరం-పాలకొండ రహదారి ఆనుకుని పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న సుమారు రూ.కోటి విలువ చేసే వివాదస్పద ఖాళీ స్థలానికి నగరపంచాయతీ అధికారులు కాసులకు కక్కుర్తిపడి విఎల్ టి వేశారని స్థానికులు గుసగుసలాడుతున్నారు. వివరాలోకి వెల్తే... నెల్లిమర్ల పట్టణ పరిధిలోని విజయనగరం-పాలకొండప్రధాన రహదారి ఆనుకుని పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న సర్వే నంబర్ 109/5 లో సుమారు 8 సెంట్ల స్థలముంది. రిజర్వ్ ఫారెస్ట్ కు చెందిన ఈ స్థలం విలువ రూ 1 కోటి పైమాటే. అటువంటి స్థలాన్ని ఒక వ్యక్తి వద్ద నుంచి నలుగురు వ్యక్తులు కొనుగోలు చేశారు. సర్వే నంబర్ 42/5 గా సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ స్థలానికి ప్లాన్ అప్రూవల్ కోసం కొనుగోలు చేసిన వ్యక్తులు గత ఐదేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. అయితే అది అటవీశాఖకు చెందినదా? గ్రామ కంఠం పరిధిలోకి వస్తుందా? అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో నగర పంచాయతీ అధికారులు అప్పట్నుంచి ప్లాన్ అప్రూవల్ ఇవ్వలేదు. అయితే ఏం జరిగిందో తెలియదు గాని తాజాగా ఆ స్థలానికి అధికారులు వేకెన్సీ ల్యాండ్ టాక్స్(వీ ఎల్ టీ) వేశారు. దీనిపై ఫిర్యాదులు వెల్లు వెత్తడంతో సాక్షాత్తు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కలుగ జేసుకుని వీఎల్‌టీ రద్దుచేయాలని నగర పంచాయతీ అధికారులకు ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలోనే అధికారులకు నేరుగా సూచించారు. అంతేగాకుండా ఇటీవల నగర పంచాయతీ కమిషనర్, ఆర్ఐలకు ఇదే విషయమై స్పష్టంగా ఆదేశిం చారు. ఎమ్మెల్యే ఆదేశించి రెండు వారాలైనా, అధికారులు ఇంతవరకు టాక్స్ రద్దు చేయలేదు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణవాసులతో పాటు కౌన్సిలర్లు కూడా అధికారుల తీరును తప్పుబడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి వివాదాస్పద స్థలానికి వేసిన టాక్స్ రద్దు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై నగరపంచాయతీ ఇన్చార్జి కమిషనర్ విశ్వేశ్వరరావును వివరణ కోరగా ఖాళీ స్థలం విఎల్ టిపై ఫిర్యాదులు వచ్చాయి. సరైన కారణం చూపిస్తే విఎల్ టి రద్దు చేస్తాం. రెవెన్యూ శాఖ ఆ స్థలం గ్రామకంఠంలో ఉందని రిపోర్టు ఇచ్చారు. దాని ఆధారంగా వేకెన్సీ ల్యాండ్ టాక్స్ విధించాం. దీని కోసం స్థల యజమానుల నుంచి ఎటువంటి పైకం తీసుకోలేదు.

సేవలే ఉన్నతంగా నిలుస్తాయి..

రోటరీ క్లబ్ ఉత్తమ అధ్యక్షునిగా అవార్డ్ స్వీకరించిన జెసి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి: నిస్వార్థంతో సమాజానికి అందించే సేవలే మనలను ఉన్నతంగా నిలుపుతాయని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా సోంపేట లో నిర్వహించిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల పబ్లిక్ ఇమేజ్ ప్రాంతీయ సెమినార్ ను సోంపేట రోటరీ క్లబ్ వారుడిస్ట్రిక్ గవర్నర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బొబ్బిలి రోటరీ క్లబ్ కి కార్యదర్శిగా అధ్యక్షునిగా తొమ్మిది సంవత్సరాల నుండి సమాజానికి సేవలు అందిస్తున్న రొటేరియన్, పాల్ హారీస్ ఫెలో జె సి రాజుకు కు ఉత్తమ అధ్యక్షునిగా,అలాగే ఉత్తమ రోటరీ క్లబ్ బొబ్బిలి రోటరీ క్లబ్ ను ఎంపిక చేసి అంతర్జాతీయ రోటరీ సంస్థ సమన్వయ కర్త, రోటరీ మాంక్ రవి వద్లమాని, డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.వెంకటేశ్వర రావు, పూర్వ జిల్లా గవర్నర్ రామారావు చేతుల మీదుగా అవార్డ్ ను అందించారు.ఈ సందర్భంగా రోటరీ మాంక్ రవి వద్లమాని మాట్లాడుతూ ప్రతి రొటేరియన్ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని తద్వారా రోటరీ గుర్తింపును సమాజంలోని కి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బొబ్బిలి రోటరీ క్లబ్ చేస్తున్న సేవాకార్యక్రమాలను, విజయవాడ వరద బాధితులకు బొబ్బిలి రోటరీ సభ్యులు ముఖ్యంగా జె సి రాజు అందించిన సహకారాన్ని ఆయన అభినందించారు ఈసందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జోనల్ ఛైర్స్ తూముల కార్తిక్, చంద్ర కిషోర్, గెంబలి శ్రీనివాసరావు, శ్రీహరి, రామకృష్ణ, కె నాగరాజు, సభ్యులు అభినందనలు

నిమజ్జన యాత్రలో నిబంధనలు తప్పనిసరి

సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : వినాయక విగ్రహాల నిమజ్జన యాత్రలో నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు అన్నారు. సోమవారం నాడు సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక విగ్రహాల ఊరేగింపు యాత్రలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి అపస్మృతులు జరిగిన దానికి వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రత్యేకించి డిజె సౌండ్ లతో ఏర్పాటు చేసిన యాత్రలో సౌండ్ సిస్టం 80 నుండి 90% మాత్రమే పనిచేయాలని అంతకుమించి ఎక్కువ సౌండ్ లను చేయకూడదని ఆయన అన్నారు. డిజె సౌండ్ కారణంగా ఇటీవల రాజాం ప్రాంతంలో ఓ యువకుడు అస్వస్థతకు గురై ప్రమాద స్థాయికి చేరిన సంఘటన ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. డిజె సౌండ్లు కారణంగా ఏ ఒక్కరికి ప్రాణం నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఊరేగింపులను కూడా రాత్రి 12 గంటల తర్వాత పిలిపివేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నిబంధనలు వెతికించి ఏ ఒక్కరు 12 తర్వాత ఊరేగింపులు జరిపిన వారిపై కేసులు పెడతామన్నారు. ఇదిలా ఉండగా వినాయక నవరాత్రి ఉత్సవ సందర్భంగా వినాయక మండ పాల వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కొరకు కూడా పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాల కొరకు ప్రత్యేక స్టేజీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. వినాయక మండపం ఉన్న స్టేజి మీద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయకూడదు అన్నారు. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో అశ్లీలత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన జరిపితే కమిటీ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మండపం పైన పోలీసులనేగా తప్పనిసరిగా ఉంటుందన్నారు. ఊరేగింపుల్లో ఇటువంటి గొడవలు జరగకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాల కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరిగిన కమిటీ సభ్యులే పూర్తి బాధ్యతలు అవుతారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్

తెర్లాం 33 గ్రామ పంచాయతీలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం విధిగా జరగాలి

ఎమ్‌డిఓ రామకృష్ణ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సూచనలు

విశాలాంధ్ర-తెర్లాం: మంగళవారం నుండి అక్టోబర్ 1 వరకు భారత ప్రభుత్వం, ఏపీ నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం తెర్లాం మండలంలో 33 గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా క్రింది విధంగా జరగాలని మండల ఎమ్‌డిఓ ఎస్.రామకృష్ణ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మట్లాడుతూ సఫాయి కర్మచారీలకు/ స్వీపర్లకు, వారి కుటుంబ సభ్యులకు, హెల్త్ కాంప్స్, వారి హెల్త్ రిపోర్ట్స్ ఇవ్వడం. సెంట్రల్ స్టేట్ గవర్నమెంట్, స్కీమ్స్ ఏలేజిబుల్ అయ్యారా? లేదా? లేకపోతే నమోదు చేయాలి. వారికి పిపిఈ కిట్స్ పంపిణీ కార్యక్రమం చేయాలి. ఈనెల 17న గ్రామపంచాయతీ స్థాయిలో కార్యదర్శి , సచివాల సిబ్బంది, గ్రామంలో పనిచేస్తున్న ఇతర సిబ్బంది, ప్రజాప్రతినిధులు డ్వాక్రా లీడర్లు, ఉపాధి హామీ మేట్లు మరియు స్కూలు పిల్లలు కలిసి హ్యూమన్ చైన్ ఏర్పాటు చేయాలని, ప్రజలందరికీ స్వచ్ఛత, పరిసరాల శుభ్రత పై అవగాహన కలిగే విధంగా ప్లకార్డులు తయారుచేసి ర్యాలీ బాగా విజయవంతం చేయాలని సూచించారు. ఈ నెల 18న గ్రామస్థాయిలో స్వచ్ఛత రన్ ఏర్పాటు చేయాలి. తేదీ 19న గ్రామపంచాయతీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించాలి. 20న పర్యావరణం కాపాడుటకు మొక్కలను ప్రభుత్వము స్థలాల్లో, ప్రైవేటు స్థలాల్లో ఎవరికి వారు కొత్తగా మొక్కలు నాటించాలి. ఉన్న వాటిని సంరక్షించాలి. తల్లి పేరున ఒక మొక్క నాటడం చేయాలి. తేదీ 21న స్వచ్ఛతాహి సేవలో డ్వాక్రా సభ్యులందరూ, యువజన సంఘాల సభ్యులు క్యాంపెయిన్ ర్యాలీ చేస్తూ ఊరు పరిశుభ్రత శ్రమదానంతో చేయాలి. తేదీ 22 న విద్యుత్ ఆదా, తాగునీటి ఆదా, ప్లాస్టిక్ నిర్మూలన, ఇతర పర్యావరణ సంబంధిత అంశాలపై క్యాంపెయిన్ చేయించాలి. 23న భూగర్భ జలాలు అభివృద్ధి చెందేలా వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు ఉన్నవాటి తనిఖీ చేసి చక్కగా పనిచేసేటట్టు వాటిని చేయాలి. అవసరమైన చోట్ల కొత్తగా హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఏర్పాటుకు గుర్తించాలి. తేదీ 24న త్రాగునీటి వనరుల వద్ద శుభ్రత పరిశీలన చేసి శ్రమదానం తో పరిశుభ్రపరచాలి. తేదీ 2న స్వచ్ఛతపై అవగాహన కల్పించుటకు పిల్లలతో, డ్వాక్రా సభ్యులతో ఉపాధి హామీ నేట్లతో చిన్న, చిన్న ప్లే చేయించాలి అని సూచించారు. తేదీ 26న పెరిగిన టెక్నాలజీ వల్ల , యాప్స్ వల్ల, మోసపోకుండా యువతకు, ప్రజలకు అవగాహన కల్పించాలి. అనవసరమైన యాప్స్, లింక్స్ గాడ్జెట్స్ వాడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి. తేదీ 27న స్వచ్ఛతాహి భాగిరధి పై గ్రామ సభ నిర్వహించాలి అని తేదీ 28న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం మరియు ఇతర స్వచ్ఛ అసెట్స్ పై చక్కగా ప్రజలకు తెలిసే విధంగా బ్యూటిఫికేషన్ వాల్ పెయింటింగ్స్ మంచి పరిశుభ్రత నినాదాలు వ్రాయించాలి అని, తేదీ 30న దైనందిన జీవితంలో వాడిన ప్లాస్టిక్, ఇతర యూజ్ అండ్ త్రో ప్రతి వస్తువు తిరిగి ఉపయోగపడే విధంగా ప్రజలకు ఉదాహరణ పూర్వకంగా టెక్నిక్ తెలియజేయాలని, తేదీ వచ్చేనెల 1న పంచాయతీ పరిధిలోని స్కూళ్లలో స్వచ్ఛతపై పిల్లల మనోభావాలు ప్రదర్శనలో తెలియజేయుట, వ్యాసరచన మొదలగు కార్యకలాపాలు నిర్వహించుట. విద్యార్థులు వారి ఇండ్లలో పెద్దలకు తెలిపే విధంగా నిర్వహించాలి. పై కార్యక్రమాన్ని ప్రణాళిక ఆర్డీటీ యాప్ లో అప్లోడ్ చేయడం జరిగింది అని తెలియజేసారు. మీరు సదరు పై కార్యక్రమాలు నిర్వహించి ఫోటోలు,

నరకానికి నకళ్లు ఈ రహదారులు... ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు...



విశాలాంధ్ర-వంగర: మండలంలో రోడ్లు పూర్తిగా నడవ టానికి కూడా ఇబ్బందులు పడేవిధంగా తయారయ్యాయి. మొత్తం రోడ్లన్నియు గుంతలతో తయారై ప్రయాణీకులకు నరకాన్నిచూపిస్తున్నాయి.ఆ రోడ్డు,ఈ రోడ్డని కాకుండా,మొత్తం గ్రామీణ, తారు రోడ్లన్ని అతిదారుణంగా ను, తయారయ్యాయి. కొన్నేళ్లుగా రోడ్లను పూర్తిగా పట్టించుకోక పోవటంతో అవి భయంకరంగా తయారయ్యాయి. ఇటు గ్రామీణ రోడ్లు కానీ,అటు తారు రోడ్లు,ఏరోడ్లను చూసినప్పటికీ అతిదారుణంగా తయారు కావటంతో చిన్న టు వీలర్ల, తదితర చిన్న, పెద్దవాహనదారుల ప్రయాణీకులు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడుగడుగున గోతులతో రోడ్లుతయారుకావటంతోఈ మండల ప్రయాణీకులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. నిత్యం రాకపోకలకు అనువుగా వుండవలసిన రోడ్లను పూర్తిగా గత ప్రభుత్వం పట్టించుకోక పోవటం,కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిమూడు నెలలు కావస్తోంది.ఈ రోడ్లుకుఎటువంటి మరమ్మతులు లేక పోవటం ఇటీవలతూఫాన్ వల్లకురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా గ్రావిల్, తారురోడ్లు దారుణంగా తయారై కావటంతో ప్రయాణీకులు నరకాన్ని చవిచూస్తున్నారు. ఇంత దారుణంగా రోడ్లు తయారైన ప్పటకీ,వేరేగత్యంతరం లేక కొన్ని రోడ్లు అడుగుకోక గోతులున్నవంటి రోడ్లు మీదుగా, తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణిస్తూ తీవ్ర ఆందోళన కు గురికాక తప్పటం లేదని ఆందోళన చెందుతున్నారు .రోడ్లుదుస్థితిరోడ్లుదుస్థితి ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు పై ప్రయాణీకులు, ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. ఏదో కొద్దో,గొప్పో కొన్ని రోడ్లు కొంతలో, కొంత తారు, గ్రామీణ ప్రాంత రోడ్లు కూడా వర్షాలు మొదలు కాక ముందు ఎంతో కొంత ఫరావాలేదనిపించి నప్పటకీ, ఇటీవల కురిసినవర్షాలకు పూర్తిగా రోడ్లు గోతులతో తయారైయ్యాయి.కొన్ని గ్రామీణ ప్రాంతాల రోడ్లు అయితే పొలంలో కెళ్లే గోర్జలనుతలపిస్తున్నాయి.రాజాం నుండి బాగింపేట రోడ్డు తారురోడ్డుఅడుగుకొక గొయ్యిండటం తోబస్సు,తదితర వాహనదారులు ఇబ్బందులు వర్ణానీతంగా ఉన్నాయి. అంతేకాకుండా ప్రధాన రాజాం వంగర రోడ్డులో ఎం.సీతారాంపురం పెట్రోలు బంకు, అరసాడ, మగ్గూరు వద్ద తదితర అనేక గ్రామాల వద్ద గోతులతో నిండిపోయి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా వంగర నుండి పార్వతీ పురం ప్రధాన రోడ్డు పరిస్తితిఇదేవిధంగా తయారయ్యాయి. అంతేకాకుండా రాజాం నుండి కింజంగి ప్రధాన రోడ్డు పరిస్థితి అతిదారుణంగా దర్శన మిస్తుంది. అంతే కాకుండా తారు రోడ్ల పరిస్థితులన్నింటి పరిస్థితి దారుణంగా గానే తయారయ్యాయి. ఇక గ్రామ,గ్రామానికి వెల్లనున్న,కొన్ని గ్రామాలకు బస్ రోడ్లన్నియు గోతులు మయంగా తయారుకావటంతో ప్రజలు నరకం చూపిస్తుండటంతో రోడ్లను చూసి ప్రజలు ఆందోళన మధ్యకొట్టు మిట్టాడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రహదారుల మరమ్మతులకు రూ.476 కోట్లు విడుదల చేసినట్లు సమాచారం. రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వర్షాలువల్ల రహదారులను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వర్షాలు రహదారులను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశా యి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. రోడ్లు, భవనాల శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు ?చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నవిషయం తెలిసిందే .దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం భారీ మొత్తంలో నిధులువిడుదల చేసింది. ప్రధాన రహదారులమరమ్మతులకుగానూ రూ.186కోట్లు విడుదలయ్యాయి. గుంతలు పూడ్చే పనులకు ప్రభుత్వం మరో రూ. 290 కోట్లు విడుదల చేసింది. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. వెంటనే టెండర్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆర్వోబీల పూర్తికి భూసేకరణకు కూడా నిధులు విడుదలయ్యాయి. రూ.65 వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఇక్కడ రోడ్లు కు మోక్షం జరగ నుందని ఇక్కడ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.